

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026


## NBK 111 షూటింగ్ లో బాలకృష్ణ కు ప్రమాదం

గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణకు స్వల్ప గాయమైయింది. బాలయ్య హీరోగా గోపిచంద్ మలినేని దర్శకత్వంలో #NBK111 రూపొందుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కాకినాడలో జరుగుతోంది. ఓ కీలక యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా బాలకృష్ణ గారికి చిన్న మసిల్ టియర్ అయింది. ఈ విషయాన్ని దర్శకుడు గోపిచంద్ మలినేని సోషల్ మీడియా ద్వారా తెలిజేశారు.

“#NBK111 షూటింగ్ కాకినాడలో జరుగుతున్న సమయంలో ఓ యాక్షన్ సీక్వెన్స్ లో నందమూరి బాలకృష్ణ గారికి చిన్న మసిల్ టియర్ అయింది.

వైద్యుల సూచన మేరకు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవడానికి ఒక చిన్న మైనర్ సర్జరీ చేయాల్సి ఉంది.



## ‘టాక్సిక్’ ఇంటెన్స్ రొమాంటిక్ మెలోడీ ‘మనసాగదే’ రిలీజ్

రాకింగ్ స్టార్ యష్ ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్’ నుంచి విడుదలైన తొలి పాట ‘తబాహీ’ రికార్డు బ్రేకింగ్ రెస్పాన్స్ తో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు అదే జోష్‌ను కొనసాగిస్తూ మేకర్స్ రెండో పాట ‘మనసాగదే’ (తెలుగు వెర్షన్)ను విడుదల చేశారు. మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, కేవీఎన్ ప్రొడక్షన్స్, జీ మ్యూజిక్ కంపెనీ కలిసి ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాయి.

‘తబాహీ’ ప్రేమలోని ఉప్పొంగే ఉద్వేగాలను చూపిస్తే, ‘మనసాగదే’ మాత్రం ప్రేమలోని మరో కొత్త కోణాన్ని ప్రజెంట్ చేసింది.




## ‘జన నాయగన్’ విజయ్ చివరి మూవీ కాదు సీఎంగా ఫస్ట్ మూవీ

ప్రస్తుతం సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం ‘జన నాయగన్’. తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన ఆఖరి చిత్రం కావడంతో అందరి కళ్లు దీనిపైనే ఉన్నాయి. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ ఆరున్నర నెలల తర్వాత జులై 23న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మరి ఈ మూవీ గురించి ఆసక్తికర విషయాలు తెలుసుకుందామా..? రాజకీయ రంగ ప్రవేశానికి ముందు విజయ్ నటించిన చివరి చిత్రం ఇదే కావడం గమనార్హం. కానీ, దర్శకుడు హెచ్.వినోద్ మాత్రం ఇది సీఎం విజయ్ ఫస్ట్ మూవీ అంటున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీని 30 దేశాల్లో 8 వేల స్క్రీన్‌లపై ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే అన్నిచోట్లా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి.





## ‘హాయ్’ ఆగస్టు 14న వరల్డ్‌వైడ్ గ్రాండ్ రిలీజ్

లేడీ సూపర్ స్టార్ నయనతార, యువ హీరో కవిన్ తొలిసారి జంటగా నటిస్తున్న ‘హాయ్’ విడుదల తేదీని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. ప్రత్యేక అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేస్తూ ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

నూతన దర్శకుడు విష్ణు ఎడ్విన్ దర్శకత్వం వహిస్తున్నఈ చిత్రంలో కె. భాగ్యరాజ్, ప్రభు, రాధిక శరత్‌కుమార్, వీటీవీ గణేష్, సత్యన్, ఆదిత్య కదిర్, ఖురేషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. .



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026







# జూలై 31న "అదే నీవు అదే నేను" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ !!!



72వ నేషనల్ అవార్డ్స్ లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక అయిన "కమిటీ కుర్రోళ్లు" మూవీ ఫేమ్ త్రినాథ్ వర్మ, యశ్వంత్ పెండ్యాల, సహారా కృష్ణ "సిద్ధార్థ్ రాయ్" సినిమా ఫేమ్ తన్వీ నేగి హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "అదే నీవు అదే నేను". ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్ పై గోవిందు కాంద్రేగుల నిర్మించారు. రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో యువ దర్శకుడు కొండల్ రూపొందిస్తున్నారు. "అదే నీవు అదే నేను" సినిమా జులై 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ గణేష్ భారి ఈ సినిమాను విడుదల చేస్తున్నారు, ఇటీవల ఈ చిత్ర టీజర్ ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు.

డైరెక్టర్ కొండల్ మాట్లాడుతూ – మా "అదే నీవు అదే నేను" సినిమా రొమాంటిక్ థ్రిల్లర్ జానర్ లో రూపొందించాం. కథ గేటెడ్ కమ్యూనిటీ నేపథ్యంలో ఉంటుంది. ఇప్పటి యూత్ ఆడియెన్స్ కు మా మూవీ బాగా కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ప్రస్తుతం సొసైటీలో భార్యలు భర్తల్ని చంపిన క్రైమ్ న్యూస్ చూస్తున్నాం. అలాంటి తరహాలో సాగే రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రమిది. మనం వేసే ఒక తప్పటడుగు, ఆవేశంలో చేసే నేరం జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుంది అనేది మా మూవీలో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించాం. ప్రేక్షకుల ఊహకు అందకుండా మా సినిమా సాగుతుంది. ముఖ్యంగా యూత్ ను ఆకట్టుకునే చిత్రమిది. ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా మా సినిమాను ఎంజాయ్ చేస్తారు. సెకండాఫ్ మాత్రం మామూలుగా ఉండదు. సెకండాఫ్ లో మీరు ఎక్స్ పెక్ట్ చేయని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ట్విస్ట్స్ ఉంటాయి. థియేటర్ లో మా సినిమా చూస్తున్నప్పుడు మీరు ఉలిక్కిపడటం ఖాయం. డీవోపీ జైపాల్ రెడ్డి అందించిన విజువల్స్, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, కనిష్క మ్యూజిక్ మా మూవీలో టెక్నికల్ గా హైలైట్ గా నిలుస్తాయి. దిల్ రాజు గారి చేతుల మీదుగా మా మూవీ టీజర్ రిలీజ్ చేశాం. ఆయనకు మా మూవీ టీజర్ చాలా బాగా నచ్చింది. తన బ్యానర్ లో చేస్తున్న సినిమాకు ఈ టైటిల్ పెట్టాలని అనుకున్నానని దిల్ రాజు గారు చెప్పడం హ్యాపీగా అనిపించింది. టీజర్ చూశాక ఆడియెన్స్ లో మా మూవీని థియేటర్ లో చూడాలని క్యూరియాసిటీ ఏర్పడుతుందని నమ్ముతున్నాం. సాంగ్స్ కూడా చాలా బాగా వచ్చాయి. గోవాలో సాంగ్స్ బ్యూటిఫుల్ లొకేషన్స్ లో చిత్రీకరించాం. మా ప్రొడ్యూసర్ గోవిందు కాంద్రేగుల గారు మేకింగ్ క్వాలిటీ పరంగా ఎక్కడా రాజీ పడలేదు. ఒక పెద్ద సినిమాలాగే నిర్మించారు. గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్ మెంట్ కోసం ఒరిజినల్ సెట్ వేయించారు. టీజర్ చూసి మూవీ ఇలా ఉంటుందేమో అనుకోవద్దు. సినిమాలో చాలా ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్, సర్ ప్రైజింగ్ కంటెంట్ ఉంటుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ గోవిందు కాంద్రేగుల మాట్లాడుతూ – మా "అదే నీవు అదే నేను" సినిమాను ఎక్కడా రాజీ పడకుండా మంచి ప్రొడక్షన్ క్వాలిటీతో నిర్మించాం. చాలామంది పేరున్న ప్యాడింగ్ ఆర్టిస్టులు మా మూవీలో కీలక పాత్రల్లో నటించారు. మా మూవీ స్టోరీకి ఏం కావాలో డైరెక్టర్ గారు చెప్పారు. ఆయన చెప్పినట్లు మూవీకి ఏం కావాలో ప్రొడక్షన్ పరంగా అవన్నీ సమకూర్చాం. ఈ సినిమా కోసం భారీ ఖర్చుతో గేటెడ్ కమ్యూనిటీ సెట్ వేశాం. ఒరిజినల్ గేటెడ్ కమ్యూనిటీ లొకేషన్ ఉన్నంత సహజంగా ఆ సెట్ ను నిర్మించాం. సినిమా ఔట్ పుట్ చాలా బాగా వచ్చింది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. జులై 31న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది, మా సినిమా అందరికీ నచ్చుతుందని అన్నారు.



Telugu Cinema Daily e-Paper


Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /బుధవారం 22 జూలై 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026







Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 22 జూలై 2026




# జన నాయకుడు ముఖ్యమంత్రి విజయ్ గారి అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా

## విజయ్ గారి లెగసీకి ట్రిబ్యూట్‌లా ఉంటుంది. ఆడియన్స్ కు మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: నిర్మాత వెంకట్ కె. నారాయణ (కేవీఎన్)

తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ 'జన నాయకుడు' సినిమా కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు కీలక పాత్రలు పోషించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె. నారాయణ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ అంచనాలు వున్న ఈ చిత్రం జులై 23న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత వెంకట్ కె. నారాయణ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమా రిలీజ్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు కదా? మీరు ముందుగానే ఊహించారా?**

ముందుగానే కొన్ని ఇబ్బందులు రావొచ్చని మేము అనుకున్నాం. విజయ్ గారు కూడా, "ఇది నా చివరి సినిమా. దీని తర్వాత పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్తున్నాను. అందువల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది" అని ముందే చెప్పారు. అయితే రిలీజ్ సమయంలో థియేటర్స్ విషయంలో కొన్ని అడ్డంకులు రావచ్చని మాత్రమే భావించాం. కానీ మేము ఊహించని కొన్ని పరిస్థితులు వచ్చాయి. జీవితం ఎప్పుడూ ఊహించని మలుపులు తీసుకుంటుంది. జనవరిలో విడుదల కావాల్సిన సినిమా ఇప్పుడు జులై 23కి వచ్చింది. మొత్తంగా చూస్తే రిలీజ్, పైరసీ, కోర్టు వ్యవహారాలు... ఇలా ఇన్ని సమస్యలు ఎదురవుతాయని మేము అసలు ఊహించలేదు. కాకపోతే ఇందులో మంచిని కూడా చూడాలంటే విజయ్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత సినిమా వస్తోంది. అది అభిమానులకు మరింత ఉత్సాహం ఇస్తుంది.

**మీరు బిజినెస్‌లో ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లారు.సినిమాల్లోకి రావాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

నాకు చిన్నప్పటి నుంచే సినిమాలంటే చాలా ఇష్టం. అకాడమిక్ పుస్తకాల్లో దొరకని ఎన్నో గొప్ప విషయాలు సినిమాల్లో ఉంటాయి. పాటలు, లిరిక్స్, కథలు... ఇవన్నీ మన జీవితంపై ఎంతో ప్రభావం చూపుతాయి. ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో "ఒకేలాగే బతికేయడానికి ఇంత పెద్ద జన్మ ఎందుకు?" అనే డైలాగ్ ఉంది. ఆ డైలాగ్ నాకు చాలా నచ్చింది. ఇలాంటి గొప్ప ఆలోచనలను సమాజానికి సినిమాల ద్వారానే బలంగా చెప్పొచ్చు. బిజినెస్‌లో ఎన్నో బాధ్యతలు నిర్వహించిన తర్వాత కూడా నా బకెట్ లిస్ట్‌లో సినిమా రంగంలోకి రావడం ఒక లక్ష్యంగా పెట్టుకున్నాను. నాకు స్ఫూర్తిని ఇచ్చిన అందరితో పని చేయాలని ఈ ప్రయాణం చేస్తున్నాను,

**కోవిడ్ సమయంలో సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు కదా**

–కోవిడ్ చాలా మంది ఇంపాక్ట్ అయ్యారు. ఆ సమయంలో మేము కేవీఎన్ ద్వారా'ఫీడ్ మై సిటీ' కార్యక్రమాన్ని ప్రారంభించాం. కోవిడ్ కారణంగా ఉపాధి కోల్పోయినవారికి, రోజువారీ కూలీలకు భోజనం అందించాం. సుమారు 45 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి లక్షలాది మందికి ఆహారం అందించగలిగాం. ఆ సేవా కార్యక్రమం మా జీవితంలో ఎంతో సంతృప్తిని ఇచ్చిన అనుభవంగా నిలిచిపోయింది.

కోవిడ్ సమయంలో సినిమా పరిశ్రమ కూడా తీవ్రంగా నష్టపోయింది. మా చుట్టుపక్కల కూడా సినీ పరిశ్రమకు చెందిన వాళ్లు ఉండేవారు. వాళ్లతో మాట్లాడినప్పుడు ఎన్ని సినిమాలు ఆగిపోయాయో, ఎంతమంది ఉపాధి కోల్పోయారో తెలిసింది. అప్పుడే మనం కూడా ఈ పరిశ్రమకు ఏదైనా చేయాలనే ఆలోచన వచ్చింది. ముందుగా ఫిల్మ్ ఫైనాన్స్, ఆ తర్వాత డిస్ట్రిబ్యూషన్‌లోకి అడుగుపెట్టాం. రాజమౌళి గారి 'ఆర్ఆర్ఆర్' సినిమాను కర్ణాటకలో డిస్ట్రిబ్యూట్ చేశాం. రాజమౌళి గారు, వారి కుటుంబం అంటే నాకు ఎంతో గౌరవం. డిస్ట్రిబ్యూషన్ తర్వాత ప్రొడక్షన్‌లోకి కూడా అడుగుపెట్టాం.

**విజయ్ గారితో మీ ప్రయాణం ఎలా మొదలైంది?**

ఇది నా తొలి తమిళ సినిమా. విజయ్ గారి మేనేజర్‌తో నాకు ముందే పరిచయం ఉంది. 'లియో' సినిమా సమయంలో మా మధ్య చర్చలు జరిగాయి. గోట్ తర్వాత విజయ్ గారు మరో సినిమా చేయబోతున్నారని తెలిసింది. ఆయన సినిమాలు నాకు చాలా ఇష్టం. అందుకే ఆయన మేనేజర్‌కు నా ఆసక్తిని చెప్పాను. ఒక్క మీటింగ్‌లోనే ఈ సినిమా ఓకే అయింది. అలా విజయ్ గారితో నా ప్రయాణం ప్రారంభమైంది.

**'భగవంత్ కేసరి' సినిమాను 'జన నాయకుడు'కు ఇన్‌స్పిరేషన్‌గా తీసుకోవాలనే ఆలోచన ఎవరిది?**

'భగవంత్ కేసరి' సినిమా విజయ్ గారికి చాలా నచ్చింది. నాకు కూడా చాలా ఇష్టం. అందులోని రెండు సన్నివేశాలను మాత్రమే ఇన్‌స్పిరేషన్‌గా తీసుకుని, మిగతా కథ మొత్తం కొత్త ప్రపంచంలో సాగేలా రూపొందించాం. ఈ విషయంపై అనిల్ గారితో కూడా మాట్లాడాం. పూర్తిగా కొత్త సబ్జెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో పని చేశాం. ట్రైలర్‌ను కూడా చాలా నిజాయితీగా కట్ చేశాం. 'భగవంత్ కేసరి'లోని రెండు సన్నివేశాల ప్రభావం ఉందనే విషయాన్ని దాచలేదు. అయితే ట్రైలర్ చూసి ఒక అభిప్రాయం ఏర్పడొచ్చు. కానీ సినిమా చూస్తే పూర్తిగా కొత్త ప్రపంచం, కొత్త కాన్ఫ్లిక్ట్ కనిపిస్తుంది. అమ్మాయిని ఆర్మీలో జాయిన్ చేయాలనే థ్రెడ్ తప్పితే మిగతాదంతా పూర్తిగా కొత్త కథ. ఓపెన్ మైండ్‌తో చూస్తే సినిమా కొత్త అనుభూతిని ఇస్తుంది. ఎమోషనల్‌గా కూడా ప్రేక్షకులతో బలంగా కనెక్ట్ అవుతుంది.

**సెన్సార్ విషయంలో చాలా ఇబ్బందులు వచ్చాయి కదా? బాధపడ్డారా?**

ఇందులో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్, సమాజంలో మార్పు తీసుకురావాలనే సందేశం ఉంది. భగవంత్ కేసరికి జాతీయ అవార్డు కూడా అందుకుంది. అలాంటి స్ఫూర్తితో వస్తున్న ఈ సినిమాకు మొదట మా సినిమాకు ఖ/ూా సర్టిఫికెట్ ఇచ్చి, తర్వాత ూా సర్టిఫికెట్ ఇవ్వడం కొంచెం బాధ కలిగించింది. ఎందుకంటే ఈ సినిమా యువతను ప్రేరేపించేలా, ఆలోచింపజేసేలా ఉంటుంది. ఎక్కువ మంది కుటుంబాలతో కలిసి చూస్తే ఆ సందేశం మరింత మందికి చేరేది. అయితే సెన్సార్ బోర్డు తమ అభిప్రాయం ప్రకారం నిర్ణయం తీసుకుంది.

**ఈ సినిమా రిలీజ్ చాలా ఆలస్యమైంది కదా? నిర్మాతగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు?**

–ఇంత పెద్ద సినిమా అనుకున్న సమయానికి విడుదల కాకపోతే నిర్మాతగా ఎలాంటి ఇబ్బందులు వస్తాయో అవన్నీ సహజంగా వస్తాయి. నిర్మాత ఒక్కరిపైనే కాదు... మొత్తం సినిమా ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం పడుతుంది.

–మన గమ్యం గొప్పగా ఉన్నప్పుడు, ఆ ప్రయాణం కూడా కొన్నిసార్లు కఠినంగానే ఉంటుంది. గొప్ప విజయాలు ఎప్పుడూ సులభంగా రావు. దేవుడు యుద్ధం తర్వాతే కిరీటం ఇస్తాడు. పోరాటాలను దాటిన తర్వాతే విజయం దక్కుతుంది.

**ముఖ్యమంత్రి అయిన తర్వాత విజయ్ గారి నుంచి వస్తున్న తొలి సినిమా ఇది. అంచనాలు ఇంకా పెరుగుతాయని భావిస్తున్నారా?**

ఖచ్చితంగా. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ గారి సినిమా థియేటర్లలో విడుదల కావడం ప్రేక్షకులకు, అభిమానులకు ఒక ప్రత్యేకమైన అనుభూతి. ఈ తరం ప్రేక్షకులకు ఒక ముఖ్యమంత్రి నటించిన సినిమాను థియేటర్‌లో చూసే అవకాశం రావడం చాలా అరుదు. కచ్చితంగా ఇది ప్రతి ఒక్కరికీ మెమొరబుల్ మూమెంట్ అవుతుంది.

విజయ్ గారు చాలా డిసిప్లిన్ ఉన్న వ్యక్తి. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అనుభవం. అనుకున్న సమయానికి తన పనిని పూర్తి చేస్తారు. ఆయనతో వర్క్ చేయడం నిజంగా ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.



**ఈ సినిమా విజయ్ గారి అభిమానులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందని భావిస్తున్నారు?**

ఈ సినిమా విజయ్ గారి అభిమానులకు కచ్చితంగా ఒక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 7,000 నుంచి 8,000 స్క్రీన్స్లో సినిమాను విడుదల చేస్తున్నాం. విజయ్ గారి సినీ ప్రయాణానికి ఓ ట్రిబ్యూట్‌లా ఉండేలా ప్లాన్ చేశాం.

**విజయ్ గారితో మళ్లీ సినిమా చేసే అవకాశం ఉందా?**

ప్రస్తుతం విజయ్ గారి దృష్టంతా ప్రజా సేవపైనే ఉంది. ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఆయన పూర్తిస్థాయిలో కష్టపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన మళ్లీ సినిమాలు చేసే అవకాశం ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ భవిష్యత్తులో అలాంటి అవకాశం వస్తే మాత్రం తప్పకుండా ఆయనతో మరో సినిమా చేయాలని ఉంటుంది.

–చాలా మందిని జీవితంలో కలుస్తాం. కానీ కొందరి వ్యక్తిత్వం మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. విజయ్ గారు అలాంటి వ్యక్తి.

–ఆయన నాకు ఒక ముఖ్యమైన బాధ్యత కూడా అప్పగించారు. నా అనుభవాన్ని ఉపయోగించి ఆ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించడానికి ప్రయత్నిస్తున్నాను.

**చిరంజీవి గారితో చేస్తున్న సినిమా గురించి?**

నాకు చిన్నప్పటి నుంచి చిరంజీవి గారంటే చాలా అభిమానం. ఆయన సినిమాలు, ఆయన ప్రయాణం నాకు స్ఫూర్తి. ముఖ్యంగా ఆయన సినిమాల్లోని పాటలు, సందేశాలు జీవితంలో ముందుకు వెళ్లడానికి ఎంతో ప్రేరణ ఇచ్చాయి. అందుకే నేను తెలుగులో సినిమా చేస్తే మొదట చిరంజీవి గారితోనే చేయాలని ముందే నిర్ణయించుకున్నాను. ఇప్పుడు ఆయనతో సినిమా చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వస్తోంది.

**ఆల్ ది బెస్ట్**

**థాంక్ యూ**